ఓఆర్ఆర్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా అమ్రపాలి

- హైదరాబాద్ గ్రోత్ కారిడార్ ఎండీగా అదనపు బాధ్యతలు
- పురపాలకశాఖ ఆదేశాలు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): ఔటర్ రింగురోడ్డు ప్రాజెక్టు డైరెక్టర్‌గా, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అమ్రపాలిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటికే ఆమె హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీజాయింట్ కమిషనర్‌గా, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వీటికి అదనంగా రెండు బాధ్యతలు అప్పగించడంతో పనిచేసేందుకు వీలుగా వేర్వేరు చోట్ల ఉన్న కార్యాలయాలను ఒకే చోటికి తరలిస్తున్నారు. తార్నాకలో ఉన్న మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయాన్ని నానక్‌రాంగూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కార్యాలయంలోకి మారుస్తున్నారు. అందులోనే ఔటర్ రింగురోడ్డు ప్రాజెక్టు కార్యకలాపాలు, హెచ్‌జీసీఎల్ కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, అక్కడే మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మూడు కార్యాలయాలు ఉండేలా చర్యలు తీసుకున్నారు.

జేఈఈ మెయిన్-1కు 95.8% హాజరు

- దరఖాస్తుల్లో 66 శాతం అబ్బాయిలే

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): ఐఐటీలు, ఎన్ఐటీలు సహా ఇతర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ పేపర్-1కు 95.8% మంది విద్యార్థులు హాజరయ్యారు. నిరుడు కూడా ఇంతేశాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం గమనార్హం. నిరుడు 8.60 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 8.23 లక్షల మంది హాజరయ్యారు. ఈ ఏడాది 12.21 లక్షలకు 11.70 లక్షల మంది హాజరయ్యారు. పేపర్-2 పరీక్షను ఈ ఏడాది రికార్డు స్థాయిలో 75 శాతం మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ ఏడాది జేఈఈకి దరఖాస్తు చేసిన వారిలో 66 శాతం మంది అబ్బాయిలే ఉన్నారు. ఈ నెల 12న జేఈఈ మెయిన్-1 ఫలితాలు విడుదలకానున్నాయి.

జేఈఈ మెయిన్-2 తేదీల్లో మార్పు

జేఈఈ మెయిన్-2 సెషన్ పరీక్ష తేదీలను మార్చినట్టు ఎన్టీఏ శనివారం ప్రకటించింది. తొలుత ఈ పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహిస్తామని వెల్లడించగా, తాజాగా వీటిని ఏప్రిల్ 4 నుంచి 15 వరకు నిర్వహిస్తామని పేర్కొన్నది. మార్చి 2 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నది.

ఫిజియోథెరపిస్టు, సీడీపీవో పోస్టుల మెరిట్ జాబితా..

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): ఫిజియోథెరపిస్ట్, సీడీపీవో పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను టీఎస్‌పీఎస్సీ శనివారం విడుదల చేసింది. ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లోని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, ఏసీడీపీవో, వేర్‌హౌస్ మేనేజర్ సహా 23 పోస్టుల భర్తీకి గత ప్రభుత్వం నిరుడు జనవరి 3న రాతపరీక్ష నిర్వహించింది. దానిలో మెరిట్ సాధించి ఆయా పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను టీఎస్‌పీఎస్సీ తాజాగా ప్రకటించింది. తెలంగాణ వైద్యవిధాన పరిషత్ పరిధిలోని 52 ఫిజియోథెరపిస్టు పోస్టుల భర్తీకి కూడా గతంలోనే రాత పరీక్ష నిర్వహించింది. అందులో 48 పోస్టులకు మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేసింది. ఎంపికైన అభ్యర్థుల జాబితానూ విడుదల చేసింది.

15 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయండి!

- మేడిగడ్డపై ఏజెన్సీలకు ఆదేశాలు?

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో ఇన్వెస్టిగేషన్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఏజెన్సీ సంస్థలను ప్రభుత్వం ఆదేశించినట్టు సమాచారం. నిరుడు అక్టోబర్ 21న మేడిగడ్డ బరాజ్ 7వ బ్లాక్‌లో 20వ పిల్లర్ కుంగడంతో ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు సందర్శించి పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. విచారణ త్వరగా పూర్తయితే 19, 20, 21వ పిల్లర్ల వద్ద కాఫర్ డ్యాం పనులను వేగవంతం చేసేందుకు నిర్మాణ సంస్థ సిద్ధంగా ఉన్నది. అయితే మేడిగడ్డ ఇన్వెస్టిగేషన్ పనుల్లో జాప్యం కారణంగా పైన ఉన్న అన్నారం బరాజ్‌లోనూ ఇన్వెస్టిగేషన్ పనులకు ఆటంకం కలుగుతున్నది. ఈ విషయమై ఇంజినీరింగ్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. వర్షాకాలంలోగా నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే అసలుకే మోసం వస్తుందని, పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం.

బుద్ధవనం ఓఎస్డీగా మల్లేపల్లి తొలగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ)/శేరిలింగంపల్లి: తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారి (ఓఎస్డీ)గా కొనసాగుతున్న మల్లేపల్లి లక్ష్మయ్యతోపాటు నిధిమ్ డైరెక్టర్ డాక్టర్ చిన్నంరెడ్డిని ఆ బాధ్యతల నుంచి తొలగించారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బుద్ధవనం ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్‌గా ఇన్‌చార్జి బాధ్యతలను టూరిజం కార్పొరేషన్ ఎండీకి అప్పగించింది.

'యూరియా కొరత' అధికారుల సస్పెన్షన్ రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహించినందుకు ఇటీవల సస్పెన్షన్‌కు గురైన నల్లగొండ జిల్లా ఏడుగురు అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. ఈ మేరకు వారి సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ వ్యవసాయ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్‌ను రద్దు చేసిన ప్రభుత్వం తిరిగి వారికి ఇతర స్థానాల్లో పోస్టింగ్ ఇచ్చింది.

నాలుగోరోజు శివబాల కృష్ణ, శివసునీల్ విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణతోపాటు అతడి సోదరుడు శివసునీల్‌కుమార్‌ను ఏసీబీ ఉన్నతాధికారులు నాలుగోరోజు విచారించారు. బ్యాంకు లాకర్లలోని భూముల దస్త్రాలు, స్థిరాస్తులు, బినామీలు తదితర అంశాలపై ఏసీబీ లోతుగా ప్రశ్నించినట్టు తెలుస్తున్నది. బినామీ పేర్లతో లాకర్లలో పలు పాస్‌బుక్‌లు, డాక్యుమెంట్లు బయటపడగా వారందరికీ ఏసీబీ నోటీసులు పంపింది.

పాస్‌పోర్టు కేసులో ఏజెంట్‌కు రిమాండ్

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): నకిలీ పాస్‌పోర్టుల కుంభకోణంలో చెన్నైకి చెందిన ఏజెంట్ పర్తిబన్ మరిప్పన్‌ను 16వ నిందితుడిగా శనివారం సీఐడీ అధికారులు కోర్టు ఎదుట హాజరుపర్చారు. అతడికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య

- భువనగిరి ఎస్సీ బాలికల హాస్టల్‌లో దారుణం
- సెవెన్త్, టెన్త్ విద్యార్థినుల మధ్య గొడవ
- చేయని తప్పునకు మందలించారని టెన్త్ విద్యార్థినుల మనస్తాపం
- ఉరి వేసుకొని బలవన్మరణం

యాదాది భువనగిరి, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో దారుణం జరిగింది. ఎస్సీ హాస్టల్‌లో టెన్త్ విద్యార్థినులు ఇద్దరు గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. చేయని తప్పునకు మాట పడాల్సి వచ్చిందని మనస్తాపం చెంది ప్రాణాలు తీసుకుంటున్నట్టు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. స్థానికులు కథనం ప్రకారం.. భువనగిరి పట్టణం బీచ్పహల్లా ప్రాంతంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం ఏడోతరగతి, పదోతరగతికి చెందిన పలువురు విద్యార్థినుల మధ్య గొడవ జరిగింది. ఇదే విషయమై పాఠశాలలోని ఓ టీచర్ హాస్టల్ వార్డెన్‌కు సమాచారం ఇవ్వడంతో ఆమె విద్యార్థినులను మందలించింది. దీంతో టెన్త్ విద్యార్థినులు కోడి భవ్య (15), గాదె వైష్ణవి(15) మనస్తాపానికి గురయ్యారు. వీరు ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్నారు. సాయంత్రం తర్వాత విద్యార్థినులంతా డిన్నర్‌కు వెళ్లగా, వీరు మాత్రం వెళ్లలేదు. అనుమానం వచ్చి తోటి విద్యార్థినులు గదిలోకి వెళ్లి చూడగా, భవ్య, వైష్ణవి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించారు. వారిని వెంటనే 108 అంబులెన్స్‌లో స్థానిక భువనగిరి ఏరియా దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. వీరిద్దరి స్వస్థలం హైదరాబాద్. విద్యార్థినుల మృతదేహాలను డీఈవో నారాయణరెడ్డి పరిశీలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 'చేయని తప్పునకు మాట పడాల్సి వచ్చింది. చనిపోయిన తరువాత మా ఇద్దరిని ఒకే దగ్గర సమాధి చేయాలి' అని రాసి ఉన్న సూసైడ్ నోట్ లభించింది. వార్డెన్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన చోటుచేసుకున్నదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఐటీ కారిడార్‌లో డ్రగ్స్ విక్రయ ముఠా అరెస్టు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 3: ఐటీ కారిడార్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. యూసుఫ్‌గూడ శ్రీరాంనగర్‌కు చెందిన సులేమాన్ బిన్ అబుబాకర్ అలియాస్ వసీం (31), మెహదీపట్నం హుమాయున్‌నగర్‌కు చెందిన షేక్ అర్మాన్ అలియాస్ మోసిన్ చిక్కి (34), బంజారాహిల్స్ జహీరానగర్‌కు చెందిన అర్కామ్ హుసేన్(27) రెండేండ్లుగా గోవా, బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ పబ్‌లలో కొకైన్ గ్రాము రూ.15 వేలు, ఎండీఎంఏ గ్రాము రూ.8 వేలకు విక్రయిస్తున్నారు. క్లబ్‌లో నిజాంపేటకు చెందిన మిథున (37)తో సులేమాన్‌కు పరిచయం ఏర్పడింది. మిథునతోపాటు ఆమె స్నేహితులకు సులేమాన్ డ్రగ్స్ విక్రయించేవాడు. కొద్ది రోజులకు ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో సులేమాన్ మిథునను వేధించడం మొదలుపెట్టాడు. విసిగిన ఆమె పోలీసులను ఆశ్రయించింది. మిథున్ 2 గ్రాముల కొకైన్ కావాలని సులేమాన్‌కు ఆర్డర్ చేయగా, ఫిబ్రవరి 2న ఐటీ కారిడార్‌లోని ఖాళీ స్థలంలో మిథునకు కొకైన్‌ను అందజేశాడు. అప్పటికే అక్కడ మాటువేసిన టీఎస్ న్యాబ్, ఎస్వోటీ, గచ్చిబౌలి పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రూ.26 లక్షలు విలువచేసే డ్రగ్స్‌తోపాటు కారు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు.

సాహిల్‌పై కేసు దర్యాప్తు నిలిపివేతకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్‌పై నమోదైన ర్యాష్ డ్రైవింగ్ కేసు దర్యాప్తును నిలిపివేసేందుకు హైకోర్టు నిరాకరించింది. హైదరాబాద్‌లోని ప్రజాభవన్ (ప్రగతి భవన్) ఎదుట ఉన్న బ్యారికేడ్లను ఇటీవల సాహిల్ తన వాహనంతో ఢీకొట్టినట్టు పోలీసులు కేసు నమోదు చేయడంతో నిందితులు పరారీలో ఉన్నారు. సాహిల్ దుబాయ్ వెళ్లిపోయాడన్న సందేహంతో లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో తమపై నమోదైన కేసును కొట్టేయాలంటూ నిందితులు అబ్దుల్ ఆసిఫ్, మరో ఐదుగురు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ కే లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్లపై చేసిన అభియోగాలకు సాక్ష్యాధారాలు లేనందున వారిపై ఎలాంటి చర్యలు చేపట్టరాదంటూ పోలీసులకు ఉత్తర్వులు ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాది కోరారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు స్పందిస్తూ.. కేసు దర్యాప్తు దశలో ఉన్నందున పిటిషనర్లకు స్టే ఇవ్వాల్సిన అవసరం లేదని వాదించారు. పోలీసులు, ఇతర అధికారుల సాయంతో పిటిషనర్లు దుబాయ్‌కి పారిపోయారని, దుబాయ్ ఎంబసీ అనుమతి లేకుండా అక్కడి నుంచి పిటిషన్ వేస్తే అనుమతించకూడదని విజ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తుపై స్టే విధించేందుకు నిరాకరించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఈనెల 9కి వాయిదా వేసింది.

75 గజాల్లోపూ అనుమతి తప్పనిసరి

రాష్ట్రంలో 75 చదరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణం ఉన్న జాగాల్లో ఇండ్లు నిర్మించుకోవాలంటే మున్సిపాలిటీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అనుమతి పొందాలని హైకోర్టు స్పష్టం చేసింది. హైదరాబాద్ నేరేడ్‌మెట్‌లోని వినాయక్‌నగర్‌లో ఓ వ్యక్తి 40 గజాలు, మరో వ్యక్తి 54 చదరపు గజాల జాగాలో చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను నిలిపివేయాలంటూ జీహెచ్ఎంసీ నోటీసులు జారీ చేయడంతో వారు కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై జస్టిస్ టీ వినోద్‌కుమార్ ఇటీవల విచారణ జరిపి, పైతీర్పును వెలువరించారు.

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ 70 ఎ/సి - కాచిగూడ
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
AMB ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి
ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ఎం.పి.మాల్ - కాచిగూడ
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ
అశోక ఎ/సి - వై.జంక్షన్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రలిమాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
మంజీర మాల్ - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
వైజయంతి ఎ/సి - నాచారం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్
VLS శ్రీదేవి - చిలకలగూడ
రంగ/భుజంగ ఎ/సి - జీడిమెట్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

SVC లక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మీ కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్
తాట్కూరి 70 ఎంఎం ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
సుధ - శాలిబండ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
లక్ష్మీ కళ సినీప్రైడ్ - మూసాపేట్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎఎంఆర్ - మౌలాలి
ప్లాటినమ్ - అమీర్‌పేట్
ఎంక్యూబ్ - అత్తాపూర్
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
జిపిఆర్ - కూకట్‌పల్లి
ఏషియన్‌రాధిక - కాప్రా
సినీప్లానెట్ - కొంపల్లి
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
టివోలి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - చింతల్
ప్లాటినమ్ - గచ్చిబౌలి
జెపి ఎ/సి - చందానగర్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
SVC ఈశ్వర్ - అత్తాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీకృష్ణ 70ఎ/సి - ఉప్పల్
SVC సంగీత - ఆర్.సి.పురం
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
శ్రీలక్ష్మీ 70 ఎ/సి - అల్వాల్
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
GLOBAL CINEMAS LLP

మనీలాండరింగ్, కేవైసీ ఉల్లంఘనలే

వ్యాలెట్ ద్వారా కోట్లాది రూపాయల లావాదేవీలు • పేటీఎం బ్యాంక్ వేటుపై ఆర్బీఐ వర్గాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: మనీలాండరింగ్ జరుగుతుందన్న ఆందోళన, నో యువర్ కస్టమర్ (కేవైసీ) నిబంధనల ఉల్లంఘనలతో పాటు పేటీఎం వ్యాలెట్, సంబంధిత బ్యాంక్‌ల మధ్య వందల కోట్ల రూపాయిల సందేహాస్పద లావాదేవీలు జరగడంతో పేటీఎం బ్యాంక్‌పై రిజర్వ్‌బ్యాంక్ నిషేధం విధించినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తక్షణమే డిపాజిట్ల సేకరణను నిషేధించడంతో పాటు పరపతి లావాదేవీల నిర్వహణ, కస్టమర్ ఖాతాలకు టాప్‌అప్‌లు ఇవ్వడం, ప్రీపెయిడ్ సాధనాలు, వ్యాలెట్లు, కార్డులు జారీచేయడం తదితర పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్) నిర్వహించే కార్యకలాపాలను ఈ నెల 29 తర్వాత చేపట్టరాదని ఆర్బీఐ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల ప్రకారం ఆ బ్యాంక్ ఖాతాదారులు ప్రస్తుత డిపాజిట్లను తీసుకోవడం, వారి వ్యాలెట్లలో నిల్వ ఉన్న సొమ్ముద్వారా చెల్లింపులు జరపడం ఫిబ్రవరి 29 వరకే చేయగలుగుతారు. అలాగే పీటీఎం వ్యాలెట్‌లోకి టాప్‌అప్ నిలిచిపోతుంది. దాని ద్వారా ఎటువంటి లావాదేవీలు జరగవు.

కస్టమర్లకు స్వాగతం: ఎస్బీఐ

పేటీఎం కస్టమర్లకు స్వాగతం పలుకుతున్నట్లు ఎస్బీఐ చైర్మన్ దినేశ్ ఖారా వ్యాఖ్యానించారు. పేటీఎం పేమెంట్ బ్యాంక్ లైసెన్స్‌లను రిజర్వుబ్యాంక్ రద్దు చేసే అవకాశాలుండటంతో సంస్థకు సంబంధించిన ఖాతాదారులకు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జనవరి 31న పేటీఎం పేమెంట్ బ్యాంక్‌పై రిజర్వు బ్యాంక్ కొరడా ఝుళిపించింది. కస్టమర్ల నుంచి ఎలాంటి డిపాజిట్లు సేకరించకూడదని, అలాగే వాలెట్లు, ఫాస్టాగ్, ఇతర సర్వీసులను ఈ నెల 29 నుంచి నిలిపివేయాలని ఆదేశించింది.

నాన్-కేవైసీ ఖాతాలు లక్షల్లో..

పీపీబీఎల్‌లో కేవైసీని పాటించని ఖాతాలు లక్షల్లో ఉన్నాయని, వేలాది కేసుల్లో పలు ఖాతాల్ని ఓపెన్ చేయడానికి ఒకే పాన్ నంబర్‌ను ఉపయోగించారని ఆర్బీఐ వర్గాలు పేర్కొన్నాయి. ప్రీ-పెయిడ్ సాధనాల ద్వారా రెగ్యులేటరీ పరిమితులకు మించి కోట్లాది రూపాయిల లావాదేవీలు జరిగిన ఉదంతాలు ఉండటంతో మనీలాండరింగ్ జరిగిందన్న ఆందోళనలు ఏర్పడినట్టు ఆ వర్గాలు వివరించాయి. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు 35 కోట్ల ఈ-వ్యాలెట్లు ఉండగా, అందులో 31 కోట్లు అరుదుగా లావాదేవీలు జరిగే డోర్‌మాంట్ వ్యాలెట్లని, కేవలం 4 కోట్ల వ్యాలెట్లు మాత్రమే బ్యాలెన్స్ లేకుండా లేదా అతితక్కువ బ్యాలెన్స్‌తో నడుస్తున్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. అసాధారణంగా అధిక సంఖ్యలో డోర్‌మాంట్ ఖాతాలు ఉన్నాయంటే, వాటిని మనీలాండరింగ్ కోసం ఉపయోగించుకుంటున్నారన్న అనుమానాలు తలెత్తుతాయని అన్నారు. కేవైసీ పాటింపులలో అవతవకలు జరిగినట్టు తెలుస్తున్నదని, ఇందుకు సంబంధించిన తీవ్ర ఉల్లంఘనల్ని 2021లో ఆర్బీఐ కనుగొని, ఈ లోటుపాట్లను సరిచేయాలని బ్యాంక్‌ను ఆదేశించినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయినప్పటికీ అవి కొనసాగాయని, ఈ అంశమై బ్యాంక్ సమర్పించిన వివరాలు అసంపూర్తిగా ఉన్నాయని, పలు సందర్భాల్లో తప్పులు తడకలుగా తేలాయని పేర్కొన్నాయి. దీంతో 2022 మార్చి నుంచి కొత్త ఖాతాదారులను తీసుకోకుండా పీపీబీఎల్‌పై ఆర్బీఐ నియంత్రణలు విధించడంతో పాటు సిస్టమ్‌ను సమగ్రంగా అడిట్ చేసేందుకు ఒక ఆడిటింగ్ సంస్థను సైతం నియమించింది. డిజిటల్ మోసాలకు ఉపయోగిస్తున్న అటువంటి పలు ఖాతాల్ని సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలు స్తంభింపచేసాయి. ఈ క్రమంలో 2022 సెప్టెంబర్‌లో పీపీబీఎల్, దాని మాతృసంస్థ 97 కమ్యూనికేషన్స్, ఇతర పేమెంట్ అగ్రిగేటర్ల ఆవరణల్లో ఈడీ దాడుల్ని నిర్వహించింది.

ఈడీ దర్యాప్తు..లైసెన్సు రద్దు?

నిధులు మళ్లించినట్టు తాజా ఆరోపణలేవైనా వస్తే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఈడీ దర్యాప్తు చేస్తుందని కేంద్ర రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా చెప్పారు. మరోవైపు ఈ బ్యాంక్ లైసెన్సును రద్దుచేయాలన్న అంశాన్ని ఆర్బీఐ పరిశీలిస్తున్నదని బ్లూంబర్గ్ వార్తా సంస్థ శనివారం తెలిపింది. రిజర్వ్‌బ్యాంక్ ముందుగా డిపాజిటర్లను పరిరక్షించాలని కోరుకుంటున్నదని, ఫిబ్రవరి 29 గడువు ముగిసిన తర్వాత తీవ్ర చర్య తీసుకుంటుందని సంబంధిత వర్గాల్ని ఉటంకిస్తూ బ్లూంబర్గ్ తెలిపింది.

SUPER HIT.నేడే చూడండి

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.35,7.35,10.30PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 7.40PM
PVR సెంట్రలిమాల్ - పంజాగుట్ట 1.25,7.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40,10.25PM
PVR నెక్షస్ - కూకట్‌పల్లి 10.35,8.00,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 2.05,10.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,7.40PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.40,10.25PM
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 5.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.25,7.40PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.25,7.40PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 5.00PM
లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,8.15PM
CCPL - మల్కాజ్‌గిరి 11.00,8.05PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 2.20,7.40PM
మంత్రామాల్ - అత్తాపూర్ 2.20,10.25PM
సుధ ఎ/సి - శాలిబండ
ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 4.30PM
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 2.00PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 12.35PM
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
శ్రీదేవిమాల్ - హన్మకొండ

అమీర్‌పేట్ 1.25,7.35PM
లక్ష్మీకళ - మూసాపేట 2.30PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 5.00PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.55PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 1.25,7.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00AM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00AM
ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,7.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.30,10.25PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30,10.25PM
ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.30,10.25PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30PM
ఏషియన్‌రాధిక - కాప్రా 1.30PM
సినీప్లానెట్ - కొంపల్లి 4.30,10.25PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 4.30PM
టివోలి - సికింద్రాబాద్ 1.25,7.40PM
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,7.20,10.20PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.30,10.45PM
జెపి - చందానగర్ 1.35,7.30,10.15PM
వేణుమాల్ ఎ/సి - నిజామాబాద్
గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్